ప్రజాశక్తి

శనివారం 14 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నేడు, రేపు యుఇఇయు రాష్ట్ర మహాసభ

విద్యుత్ ప్రైవేటీకరణ, ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్న ప్రతినిధులు

హాజరుకానున్న ఫెడరేషన్ జాతీయ కోశాధికారి ఎస్ రాజేందర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభలు గుంటూరులో నేడు, రేపు రెండ్రోజులపాటు నిర్వహించనున్నారు. స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ మహాసభలకు యూనియన్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యుత్‌రంగ ప్రైవేటీకరణ విధానాలను పెద్ద ఎత్తున అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్న ప్రస్తుత తరుణంలో యూనియన్ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు 200 మంది మహాసభలకు రానున్నారు. ఈ మహాసభల ప్రారంభ సందర్భంగా నేడు ఉదయం జరిగే ప్రారంభ సభలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కోశాధికారి ఎస్.రాజేందర్ హాజరై ప్రసంగించనున్నారు. అదే విధంగా ముఖ్యవక్తలుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వరరావు, ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుదర్శన్‌రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పలువురు రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారు. ఈ మహాసభల్లో ప్రధానంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ రంగం ప్రైవేటీకరణ విధానాలపై సమగ్రంగా చర్చిస్తారు. విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లపై ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా అమలు చేయటానికి ప్రయత్నిస్తుంది. వీటి వల్ల రానున్న కాలంలో వినియోగదారులపై పెద్ద ఎత్తున విద్యుత్ బిల్లుల భారం పెరగనుంది. అంతే కాకుండా మీటర్లకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వం ప్రతి నెలా బిల్లుతో కలిపి వసూలు చేస్తుంది. గత ప్రభుత్వం అదానీ కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని విమర్శించిన కూటమి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చాక అదే ఒప్పందాన్ని కొనసాగిస్తుంది. ఇప్పటికే ఏడాది కాలంలోనే అదనపు ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.15వేల కోట్లకుపైగా భారాన్ని ప్రజలపై మోపింది. ఇప్పుడు స్మార్ట్ మీటర్ల భారం కూడా మోపనున్నది. షిర్డి సాయి ఎలక్ట్రికల్స్ వంటి ప్రైవేటు సంస్థలకు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ బాధ్యత అప్పగించిన ఫలితంగా పెద్ద ఎత్తున నిర్వహణ లోపాలు తలెత్తుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. అదే విధంగా ఉద్యోగులకు 3 డిఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 12వ పిఆర్‌సి అతీగతీ లేదు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేని విధంగా రివర్స్ పిఆర్‌సి అమలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా ఉద్యోగుల సమస్యలపై కనీసం ఆలోచన కూడా చేయట్లేదు. జేఎల్‌ఎం గ్రేడ్ 2ల సమస్యలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సమస్య, వంటి అనేక సమస్యలపై సమగ్రంగా చర్చించి, పలు తీర్మానాలను మహాసభల్లో ఆమోదించనున్నారు.

ముమ్మర ఏర్పాట్లలో సిఐటియు నాయకులు

గుంటూరుకు మరో రెండు ఆర్‌వోబిలు

శ్యామల నగర్, సంజీవయ్య నగర్ వద్ద నిర్మాణానికి కేంద్రం అనుమతి

కేంద్ర మంత్రి పెమ్మసాని కృషితో నిధుల కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనజర్ అరుణ్‌కుమార్‌తో కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నశీర్

గుంటూరుకు మరో రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరు అయ్యాయి. ఎంతో కాలంగా రైల్వే గేటుతో ఇబ్బంది పడుతున్న శ్యామలా నగర్, సంజీవయ్య నగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌వోబిల నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు చెప్పిన విధంగా గుంటూరుకు అవసరమైన ఆర్.ఓ.బి.లను ఒక్కొక్కటిగా తీసుకువస్తున్నా మన్నారు. అందులో భాగంగా శ్యామలా నగర్, సంజీవయ్య నగర్ ఆర్‌ఓబిలను కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసిందని ఇందుకుగాను రూ.159.59 కోట్లను కేంద్రమే భరించేలా కేటాయింపులు ఇచ్చారని తెలిపారు. ఇప్పటివరకు గుంటూరు పార్లమెంటుకు అవసరమైన ఐదు దశాబ్దాల కలగా ఉన్న శంకర్ విలాస్ ఆర్‌ఓబి తో పాటు గడ్డిపాడు ఆర్‌ఓబి, పెద పలకలూరు ఆర్‌ఓబి, నందివెలుగు ఆర్‌ఓబి, మంగళగిరి ఆర్ ఓ బిలను ఇప్పటిదాకా తీసుకు రాగలిగామని అన్నారు.

▶ 2లో

విద్యాసంస్థల్లో జోరుగా పాఠ్యపుస్తకాల విక్రయాలు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మూడవ రోజూ పరిశీలన

విద్యార్థిసంఘం ఆందోళనతో విద్యాసంస్థలకు నోటీసులు

▶ 8లో

కూటమి హామీలను నెరవేర్చాలి

మంగళగిరిలో మీడియా సమావేశంలో సిపిఎం నాయకులు

అందరికీ తల్లికి వందనం ఇవ్వాలి : జిల్లా కార్యదర్శి వై నేతాజీ

ప్రజాశక్తి మంగళగిరి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

టిడిపి కూటమి ప్రభు త్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను కొంత వరకు మాత్రమే నెరవేర్చారని, నెరవేర్చని హామీలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలలో ఒకటి, రెండు హామీలు తప్ప మిగిలినవి నెరవేర్చలేదని అన్నారు. మంగళగిరి పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో లోకేష్ విఫలమయ్యారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. మహిళలకు

2లో

కొనసాగుతున్న అదనపు బాదుడు

డోర్ లాక్ చేసినా ఇతర ఛార్జీలతో భారీగా విద్యుత్ బిల్లులు - సర్దుపోటుతో వినియోగదారుల విలవిల

కూటమి సర్కార్ ఏడాది పాలనలోనూ తప్పని భారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది దాటినా విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం కొనసాగుతోంది. విద్యుత్ ఛార్జీలపై అదనపు భారం మోపుతూ వివిధ రూపాల్లో పెరిగిన ఛార్జీలతో జారీ చేసిన బిల్లులు వినియోగదారులకు శిరోభారంగా మారాయి. తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలను పెంచబోమని ప్రజాగళం సభల్లో ఊదరగొట్టిన సిఎం చంద్రబాబు నాయుడు గత ఏడాది కాలంలో బిల్లులపై ఒక్కరూపాయి కూడా అదనపు భారం మినహాయింపు ఇవ్వకపోగా ఇంకా మూడు అదనపు భారాలు అమలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.జ విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా సర్దుభాటు పేరుతో ఛార్జీల పెంపునకు పచ్చజెండా ఊపడంతో వైసిపి, టిడిపి రెండు పార్టీలు దొందూ దొందే అన్న భావనతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మీటర్ రీడింగ్ తీసి అపరేటర్లు ఇస్తున్న బిల్లులను చూసి వినియోగదారులు షాక్ అవుతున్నారు. ఇప్పటికే రెండు పద్ధతుల్లో అమలులో ఉన్న ట్రూఅప్, అదనపు సర్దుబాటు ఛార్జీలకు అనుగుణంగా ప్రతి బిల్లుకు రూ.200 నుంచి రూ.700 వరకు అదనం భారం పడుతోంది. గుంటూరు గుజ్జనగుండ్ల సబ్ స్టేషన్ పరిధిలో ఒక కుటుంబం వేసవి శెలవుకు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. వినియోగించిన విద్యుత్‌కు వచ్చిన ఛార్జీ రూ.57 కాగా వివిధ రకాల ఛార్జీలన్నీ కలిపి రూ.451 బిల్లు వచ్చింది. ఇందులో 35/36 ట్రూఅప్ రూ.106, ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు (10/22) రూ.95.45, ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు (6/23) రూ.61.43,

2లో

రేపు మెదడు నరాల సమస్యలపై ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని, అవగాహన కార్యాలయంలో ఈనెల 15న ఉదయం 11 గంటలకు మెదడు నరాల సంబంధిత వ్యాధులపై ఆరోగ్యసభ నిర్వహిస్తున్నట్లు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభలో సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ వివేక్ లంకా ప్రధానవక్తగా పాల్గొని బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు, కారణాలు, జాగ్రత్తలు, అత్యాధునిక చికిత్సలు, ట్యూమర్లు, ఆటో ఇమ్యూన్ వ్యాదులు, అల్జీమర్స్ వ్యాధి, పార్కిన్‌సన్స్ వ్యాధి, విటమిన్ లోపాలు తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులు అందరూ పాల్గొనాలని కోరారు.

గుంటూరుకు మరో రెండు ఆర్‌వోబిలు

ఈ ఏడు ఆర్‌ఓబి లకు గాను రూ. 572.47 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని, ఇందులో పూర్తి నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేందుకు బాధ్యత వహిస్తుందని పెమ్మసాని స్పష్టం చేశారు.

రైల్వే జీఎంకి ధన్యవాదాలు

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి ఏడు ఆర్వోబిలలో రైల్వే శాఖకు చెందిన ఆరు ఆర్‌ఓబి ల మంజూరుకు పూర్తి సహకారం అందించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని పెమ్మసాని గారు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు నియోజకవర్గానికి అవసరమైన ఆర్‌ఓబిల మంజూరుకు సహకరించినందుకు గాను ఆయనకు ఈ సందర్భంగా పెమ్మసాని ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గుంటూరు నగరంలోని 3 వంతెనల వద్ద ఏర్పడుతున్న డ్రైనేజీ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా జి.ఎంని ఆయన కోరారు.

డంపింగ్‌యార్డులో రూ.2 కోట్లతో పరికరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దశాబ్దాలుగా ఉన్న దుర్గంత భరితమైన డంపింగ్ యార్డ్ సమస్యకు స్వస్థి పలికి స్వచ్ఛ నరసరావుపేట దిశగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం గుంటూరు బైపాస్ రోడ్ లోని డంపింగ్ యార్డ్ లో(బయో రెమిడీషన్) కాలుష్య రహిత వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ప్రతి మున్సిపాలిటీ స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్ చుట్టూ నివాసితులు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలుకుతున్నామన్నారు. లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ఉన్న ఇక్కడ వ్యర్థాలను బయో రెమిడేషన్ ద్వారా వేరు చేసి వర్మీ కంపోస్ట్ గాను, మిగిలిన వ్యర్థాలను జిందాల్‌కు తరలించి విద్యుత్ ఉత్పత్తిగాను ఉపయోగించుకునే అవకాశం ఉందని వివరించారు. అక్టోబర్ రెండో తేదీ నాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ స్థలాలు ఖాళీ చేయాలని సదర్ కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. విజయవాడ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ యశ్వంతరావు మాట్లాడుతూ గుంటూరు బైపాస్ రోడ్ లోని 9.5 ఎకరాల విస్తీర్ణంలో 1.09,916 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు దీర్ఘకాలికంగా పేరుకుపోయి ఉన్నాయన్నారు. ఈ వ్యర్థాల నిర్వహణ ద్వారా కాలుష్య రహిత వాతావరణం ఏర్పడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, ఏఎంసీ ఛైర్మన్ పునాటి శ్రీనివాసరావు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయకుమార్, స్థానిక కూటమి నాయకులు, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి హామీలను నెరవేర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 వేస్తానని చెప్పి వేయలేదన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 22 వేల మంది వివిధ రకాల భూములు పేదలు ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారందరికీ లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం 3000 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇచ్చారని అన్నారు. మిగిలిన 19000 మందికి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మంగళగిరి పట్టణంలోని 5000 మంది వివిధ రకాల భూముల్లో ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. నామమాత్రంగానే పట్టాలిచ్చారని అన్నారు. ఇళ్ల స్థలం లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తానని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని కూడా అమలు చేయడం లేదని అన్నారు. కృష్ణానది పరిధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు గాని నిర్మాణం చేయలేదన్నారు. కరెంటు చార్జీలు వివిధ రూపాల్లో విద్యుత్ వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారని, స్మార్ట్‌మీటర్లను పెట్టించుకోవద్దని వినియోగదారులను కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో పేదలు ఇళ్లు వేసుకొని నివాసముంటున్న వారికి అభ్యంతరాలు తొలగించి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ భూమి, దేవాదాయ భూమి, పావురాల కాలనీ ప్రాంతాల్లో పేదలు ఉంటున్నారని వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటం వలన వర్షం పడ్డప్పుడు వర్షపు నీరు రోడ్లపై వాగుల్లా ప్రవహిస్తున్నాయని అన్నారు. టిడ్కో ఇళ్ల ప్రాంతాలలో లోతట్టుగా ఉండటం వలన వర్షం పడ్డప్పుడు జలమయం అవుతున్నాయని, ఆ నీరుపారుదలకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎన్నికలకు ముందు మంగళగిరి కార్పొరేషన్‌ను గతం లాగానే మంగళగిరి మున్సిపాలిటీ, తాడేపల్లి మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు గతం ప్రభుత్వం సంవత్సరానికి కొంతమందికి మాత్రమే రూ. 24 వేలు ఇచ్చిందని, మంత్రి నారా లోకేష్ తనను గెలిపిస్తే అధికారం వస్తే చేనేత కార్మికులందరికీ సంవత్సరానికి రూ.24 వేలు వేస్తామని చెప్పారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు 24 వేల రూపాయలు ఇవ్వడం లేదని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా చేనేత కార్మికులను మోసం చేశారని విమర్శించారు. చేనేత పై జిఎస్టి రద్దు చేయాలని అన్నారు. 10000 మంది గోల్డ్ వర్కర్లు పనిని కోల్పోయారని, నారా లోకేష్ గోల్డ్ హబ్ నిర్మాణం చేస్తామని చెప్పారని ఆ నిర్మాణం వలన కొంతమంది మాత్రమే ఉపయోగ ఉంటుందన్నారు. స్వర్ణకారులు అందరికీ ఉపయోగపడేలా ఉండాలని కోరారు. పాత బస్టాండింగ్ స్థలంలో కోట్ల రూపాయలు పెట్టి చేనేత భవనమును నిర్మించారని, అది అద్దెలకు కూడా ఇవ్వకుండా నిరుపయోగంగా పడి ఉందని అన్నారు. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ షాపులు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నా వాటిని తెరవాలని అన్నారు. లోకేష్ మంత్రిగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లోకేష్‌ను కలవాలంటే తెల్లవారు జామున వెళ్లి కావలి కాయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై కమలాకర్, ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ తల్లికి వందనం ఇవ్వాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ

ప్రజాశక్తి-గుంటూరు

నిబంధనల పేరుతో తల్లికి వందనం పథకాన్ని కొందరికి పరిమితం చేయటం సరికాదని, నిబంధనలు సడలించి అందరికీ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకించి రేషన్ కార్డు ఉన్నవారికే తల్లికి వందనం ఇస్తామని పేదలు, చిరుద్యోగులకు తల్లికి వందనం ఆర్థిక సహాయం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఈసందర్భంగా కనీస వేతనాలు కూడా పొందలేకపోతున్న చిరుద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశ యానిమేటర్లు, ఇతర స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇంతకు ముందే రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు ఇవ్వకుండా దూరం చేయబడ్డారన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం చిరుద్యోగులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, నిబంధనలు విధించి ప్రజలకు పథకాలు దూరం చేయటం సరికాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా చిరుద్యోగులు, పేదలకు తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసులు ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోం

అక్రమ కేసులపై న్యాయపోరాటం : మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రతిపక్షంలో ఉన్నామన్న భావనతో పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. గుంటూరులో వైసిపి లీగల్ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాకీ దుస్తులు ధరించి శాంతిభద్రతలను కాపాడకుండా చంద్రబాబు, లోకేశ్లకు వత్తాసు పలికితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అడ్డగోలుగా వ్యవహరిస్తే భవిష్యత్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అంబటి మాట్లాడుతూ తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో తమ న్యాయవాదులు తగిన న్యాయ పోరాటం చేస్తారన్నారు. వైసిపి పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం వేధిస్తుందన్నారు. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై పోరాటం కొనసాగుతుందన్నారు. వైసిపి .జిల్లా సమన్వయకర్త పోతిన మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వమే వ్యవస్థీకత నేరానికి పాల్పడుతోందన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టి అక్రమ కేసులపై వైఎస్సార్సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. మాజీ ఎంపీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ సమన్వయకర్తలు అన్నాభక్తుని శివకుమార్, అంబటి మురళీకష్ణ ,షేక్ నూరి ఫాతిమా,వనమా బాల వజ్ర బాబు, దొంతిరెడ్డి వేమారెడ్డి, బాలసాని కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సిడి భగవాన్ , రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పోలూరి వెంకట్ రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, లీగల్ సెల్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రామకష్ణారెడ్డి, మొండితోక శ్రీనివాసు మరియు లీగల్ సెల్ నాయకులు పాల్గొన్నారు

కొనసాగుతున్న అదనపు బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

ఎఫ్‌పిపిసిఏ ఛార్జీలు (4/25) రూ.63.60, ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.40, కస్టమర్ చార్జీలు రూ.25 బిల్లులో చూపారు. విద్యుత్ వినియోగించుకున్నందుకు కేవలం రూ.57 కాగా అదనపు ఛార్జీలు రూ.329 మోపారు. అలాగే తాడికొండలో మరో వినియోగదారుడికి విద్యుత్ వినియోగబిల్లు రూ.174 రాగా అదనపు ఛార్జీల భారం రూ.180కి పైగా వచ్చింది. కస్టమర్ ఛార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు కలిపి రూ. 398 బిల్లు వచ్చింది. అలాగే మరో వినియోగదారుడికి 298 యూనిట్లకు అదనపు ఛార్జీలతో కలిపి రూ.4000 బిల్లు వచ్చింది. ఇందులో రూ.500 అదనపు ఛార్జీల భారం మోపారు. దీంతో ప్రతి బిల్లుకు అదనపు భారం తప్పడం లేదు. మరోసారి అదనపు సర్దుబాటు పేరుతో భారం కొనసాగింపును ప్రజలు తప్పుపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం పడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అదనపు భారం కొనసాగతుంది. గత 12 నెలల్లో బిల్లులు తగ్గకపోగా మరింత పెరగుతున్నాయి. తాజాగాజూన్ నెలలో వచ్చిన బిల్లుల్లో అధిక వినియోగంతో పాటు, అదనపు ఛార్జీల భారం వినియోగదారులను తీవ్ర ఇబ్బంది పెట్టింది. వైసిపి హయంలో ట్రూ అప్ ఛార్జీలతో పాటు అదనపు సర్దుబాటు ఛార్జీల వసూలును తప్పుపట్టిన నేతలే ఇప్పుడు విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల పేరుతో చెల్లించిన ఛార్జీలనే మళ్లీ వసూళ్లకు పూనుకుంటున్నాయి. వైసిపి హయాంలో బాదుడే...బాదుడు అంటూ విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున

ప్రచారం చేసిన కూటమి నాయకులు గత ఏడాదికాలంలో ఎటువంటి మినహాయింపు ఇవ్వకపోగా అదనపు ఛార్జీల భారాన్ని మరింత పెంచి అమలు చేస్తున్నారు. దీంతో రెండు ప్రభుత్వాల పాలనలో ఏమాత్రం మార్పులేదన్న విమర్శలు ప్రజల నుంచి ప్రభలంగా విన్పిస్తున్నాయి.

గంజాయిని తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను తెనాలి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారంతో రెవెన్యూ అధికారులతో కలసి నందివెలుగు కూడలివద్ద గురువారం తనిఖీలు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిఐ ఆర్.ఉమేష్ శక్రవారం వివరాలు వెల్లడించారు. సోమసుందర పాలెంకు చెందిన అలికిపల్లి సాంబశివరెడ్డి, ఆటోనగర్ ప్రాంతానికి చెందిన కురగంటి చైతన్య, పెదరావూరు గ్రామానికి చెందిన పగడం మణి సింహారెడ్డి గుంటూరు నుంచి వయా నందివెలుగు మార్గంగుండా తెనాలి వస్తుండగా వారి వద్ద 1.400 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలైన ముగ్గురు యువకులు మరో ఇద్దరు నిందితులతో కలసి గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు కొత్తపేట కేంద్రంగా గంజాయి విక్రయిస్తున్న రత్తయ్య వద్ద గంజాయిని కొనుగోలు చేసి వాటిని చిన్న చిన్న పొట్లాలుగా రూ. 500లకు యువకు లకు, విద్యార్థులకి విక్రయిస్తారని తెలిపారు. మార్కెట్లో దీని విలువ సుమారు రూ. 12 వేలు ఉంటుందన్నారు. ఈ కేసులో ఐతానగర్‌కి చెందిన సుకుమార్, గుంటూరు కొత్తపేటకు చెందిన మరో నిందితుడు ముసలి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులపై కేసు నమోదుచేసి న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. తెనాలి డిప్యూటీ తాశీల్దార్ కె.వి.ఎస్ ప్రసాద్ నందివెలుగు విఆర్వోలు కఅష్ణమూర్తి, లక్ష్మీ, రూరల్ ఎస్ఐలు కె.ఆనంద్, శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ చెంగల రాయుడు, కానిస్టేబుళు రవి, సుబ్బారెడ్డి తనిఖీల్లో పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సిఐ ఉమేష్

కదలని బండి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఈ ఫోటోలో కనిపిస్తున్న టు వీలర్ వాహనం (సుజుకి కంపెనీ) గత వారం రోజుల నుండి కదలడం లేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ వాహనాన్ని ఇక్కడ వదిలేసి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. ఏపీ 07- ఈ ఎఫ్ 5395 నెంబర్ గల మీ ద్విచక్ర వాహనం తాడేపల్లి క్రిస్టియన్ పేట చర్చికి సమీపంలో రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ వాహనాన్ని ఎందుకు ఇక్కడ వదిలేసి వెళ్లారు? ఏం జరిగింది? అనేది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని అందుకుల కొత్తపాలెం కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నూజెండ్ల మండలం పెద్దారం గ్రామానికి చెందిన బండి నారాయణ (27) మఅతి చెందాడు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో జరిగిన శుభ కార్యానికి పల్సర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి వినకొండకు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో నారాయణ అక్కడికక్కడే మఅతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వినుకొండ పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు వినుకొండ ఎస్ఐ సమీర్ భాష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, ఇద్దరికి గాయాలు

మృతుడు ఇస్లావత్ సక్రు నాయక్ (55)

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ శివారు ప్రాంతం శ్రీశైలం రోడ్‌లో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెల్దుర్తి మండలం శ్రీరాంపురం తండా నుండి ద్విచక్ర వాహనంపై మేరాజ్యోత్ శివమణి నాయక్, పోకూరు వేణులు మాచర్ల వస్తూ స్థానిక వివేకానంద ఆశ్రమం సమీపంలో రోడ్డు దాటుతున్న ఇస్లావత్ సక్రు నాయక్ (55)ను వేగంగా ఢీకొనడంతో అతడు సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. సక్రు నాయక్ సంఘటన స్థలానికి సమీపంలోనే నివాసం ఉంటున్నాడు. ఈ సంఘటనలో బైక్‌పై వున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరిని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం సక్రునాయక్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మలా ఫార్మసీ కళాశాలలో నేడు రక్తదాన శిబిరం

మంగళగిరి - రూరల్

మంగళగిరి ఆత్మకూరు పరిధిలోని నిర్మలా ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటన లో తెలిపింది. కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రక్తదానం చేసిన దాతలకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వారిచే సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు.

దళిత మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సత్యసాయిజిల్లా, రామగిరి మండలం పెరూరు పంచాయతీ పరిధిలోని ఎడుగుర్రాలపల్లె అనే గ్రామానికి చెందిన దళిత మైనరు బాలికపై 6 నెలలుగా టిడీపీకి చెందిన వారు సామూహిక అత్యాచారానికి పాల్పడటాన్ని వైసిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజవర్షం నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బాధిత దళిత మహిళను కొంత కాలంగా విడతల వారీగా ఆమెను అనుభవిస్తూ, ఆ దృశ్యాలను వీడియో తీసి ఎవరికైనా చెప్పినా, లేదా పోలీసు కంప్లైంట్ ఇచ్చినా ఈ వీడియోను బయట పెడతామని, నిన్ను చంపేస్తాము అని దళిత మహిళను బెదిరించారని ఆయన తెలిపారు. అక్కడు పరిటాల సునీతదే రాజ్యం కనుక దళిత మైనరు బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆమెపై అత్యాచాంం చేసిన దుండగులను కటినంగా శిక్షించాలని ఆ కుటుంబానికి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను పొట్లూరి హైమావతి, W/o పొట్లూరి హనుమంతరావు, నివాసం: డోర్ నెం. 14-10-48, మోరిస్‌పేట, తెనాలి, గుంటూరుజిల్లా. ప్రస్తుతం నా కుమారుడి ఆధార్ కార్డ్‌లో **పొట్లూరి త్రినాథ్** అని నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం పేరు మార్పు చేయగా **పొట్లూరి తరుణ్ S/o పొట్లూరి హనుమంత రావు (Potluri Tarun S/o Potluri Hanumantha Rao)** గా మార్పు చేయుట జరిగినది. కావున నేటి నుండి నా కుమారుడి పేరు **పొట్లూరి తరుణ్** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టులో
O.S. NO 202/2022

బిట్వీన్
దేవరకొండ కృష్ణ ... వాది
మరియు
రావి కిషోర్ బాబు. .... ప్రతివాది
టూ,
రావి కిషోర్ బాబు తండ్రి శివరామకృష్ణ ప్రసాదు
క్రోసూరు గ్రామం, క్రోసూరు మండలం పల్నాడు జిల్లా

పై నెంబర్ గల దావాలో శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు జారీచేశారు. శ్రీ కోర్టు వారు మీయొక్క హాజరు నిమిత్తం ది 30-06-2025 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజున ఉదయం 10.30 గం లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేదీ : 30-06-2025

ఇట్లు
ఉల్లం శేషగిరిరావు
ఉసిరికాయల సాంబశివరావు
నర్రా శ్రీనివాసరావు
వాదితరుపు న్యాయవాదులు,
సత్తెనపల్లి. సెల్ నెం.8639058779

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P. No. 135/2018 In O.S. No. 312/2015
Between :
సంకా శివహరి ప్రసాదరావు .... డిక్రీ హోల్డర్
మరియు
తిరునగరి కృష్ణకిషోర్ .... జడ్జిమెంట్ డెటార్

ఇ.పి. దాఖలా దిగువ షెడ్యూలు ఆస్తిపై ఈ దావా తనఖా అప్పు ఎటువంటి ఎంట్రీలు లేవు. ఈ దావా బాకీ క్రింద ఫైలు జప్తు కాబడి, ఈ ఇ.పి. బాకీ క్రింద దిగువ షెడ్యూలు ఆస్తి పై వారి కోర్టులో ది.01.07.2025 తేది ఉదయం గం|| 10.30 ని||ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కొనుగోలు చేయ దలచిన వారు ది.01.07.2025వ తేదీన జరుగు వేలం పాటలో కోర్టు వారి నిబంధనలకు లోబడి పాల్గొన వచ్చును. కావున యావన్మందికి తెలియజేయడమైనది.
షెడ్యూలు : గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రారు వారి ఇలాకా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెహ్రూనగర్ చివర 3వ లైను, గుంటూరు విలేజి పోర్షన్ డి. నెం.215, పట్టా డి.నెం. 424/1, మునిసిపల్ అసెస్మెంటు నెం.1632401, డోర్ నెం.8-8-46 య.9.45శెంట్లులోని 97 1/9 చ.గ.లు నివేశన స్థలంలోని ఆర్.సి.సి. బిల్డింగ్ కన్‌స్ట్రక్టెడ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ ఫ్లోర్ మరియు 2వ అంతస్తు ఎ.సి.సి. రేకుల పోర్షన్ జె.డి.ఆర్. సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతోనున్న ఆస్తికి హద్దులు.
తూర్పు : ఎ. నాంచారయ్య గారి ఆస్తి కాంపౌండు గోడ హద్దు అ.54.0లు. దక్షిణం : గుంటూరు మునిసిపల్ రోడ్డు సైట్ అ.16లు. పడమర : వరద శేషగిరిరావు గారి స్థలం అ.54లు. ఉత్తరం : శిఖా సత్యనారాయణ గారి ఆస్తి హద్దు. అ.16లు.
డి.హెచ్.ఆర్. వాల్యూ....రూ.53,00,000/-
అమీనా వాల్యూ ... రూ. 40,00,000/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు : వడ్డే చంద్రశేఖర్,
బండి మోతిలాల్,
అడ్వొకేట్స్, గుంటూరు
మొబైల్ నెం : 9849321599.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Saibaba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No. 320 of 2020 in OA No.575 of 2019
Bank of Baroda, Guntur Branch, Venkateswara Complex, Patnam Bazar, Guntur
Versus
M/s. Hyma Cotton Traders & another

To
(CD 1) M/s. Hyma Cotton Traders, Rep by its Prop. Sri Pamala Suprabhatah Reddy, S/o Rajagopala Reddy, D.No.449-C, Pulladigunta Panchayat, Kornepadu Village, Vatticheruvu Mandal, Guntur.
(CD 2) Smt. Pamala Hymavathi, W/o Sri Pamala Suprabhata Reddy, Flat No.204, Mayuri Nandana Apartments, Udhyoga Nagar, Gujjanagundla, Chandramouli Nagar, Guntur.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/575/2019** an amount of **Rs.12,60,148/-** (Rupees Twelve Lakhs Sixty Thousand One Hundred Forty Eight Only) along with pendentellite and future interest **@ 12.90% p.a.** with monthly rests from **07/06/2019** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **16-06-2025 at 10.30 a.m** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings:
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **21-01-2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Saibaba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No. 190 of 2023 in OA No. 1316 of 2018
Bank of Baroda, Patnam Bazar Branch, Guntur
Versus
M/s Venkata Sai Cotton Traders & Others

To
(CDR 1) M/s Venkata Sai Cotton Traders, Prop: Karanam Mallikarjuna Rao, S/o. Nagaiah, D.No.63/2 SC No:059542, C/o. Hassena Cotton Traders/ Ginning Mill, Jagadamba Estate, Mahalaxmipuram, Etukuru Road, Guntur-522003.
(CDR 2) Mr. Karanam Mallikarjuna Rao, S/o. Nagaiah, D.No.20-18-236, 10th line, D.S. Nagar, Etukuru Road, Guntur-522003.
(CDR 3) Smt. Karanam Mounika, W/o. K. Mallikarjuna Rao, D.No. 20-18-236, 10th line, D.S. Nagar, Etukuru Road, Guntur-522003.
(CDR 4) Mr. Karanam Thirupathi Rao, S/o. Lingaiah, D.No.20-18-236, 10th line, D.S. Nagar, Etukuru Road, Guntur-522003.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/1316/2018** an amount of **Rs. 41,05,259.91 ps.** (Rupees Forty One Lakhs Five Thousand Two Hundred Fifty Nine And Paise Ninety One Only) with interest **@ 12.90%** per annum with yearly rests minus **Rs.16,90,000/-** (Part Satisfaction memo filed on 20.05.2022) w.e.f. **13/12/2018** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **16-06-2025 at 10.30 a.m** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings:
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **02-06-2023**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బొల్లా వెంకటేశ్వర్లు

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేయడం హర్షణీయం అన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందన్నారు. అనంతరం విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం అందజేసిన సన్నబియ్యాన్ని టీడీపీ నేతలు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.జ్యోతి, ఎస్‌ఎంసీ చైర్మన్ రామ్ చంద్ నాయక్, టీడీపీ నేతలు ఆడెపు కోటయ్య,సీ హెచ్ అప్పల రాజు, కట్టారాజు, మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు, కోటేశ్వర రావు, లక్ష్మీ, విజయలక్ష్మి, రమేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి - మాచర్ల

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలంటూ జాతీయ స్థాయిలో పలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం అంటూ సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్ అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం మాచర్ల మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి స్థానిక సీఐటీయూ నాయకులు వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు అనేక ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను, కేంద్ర ప్రభుత్వం హరిస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు రాటం కార్మిక హక్కులను కాల రాయడమే అన్నారు. కార్మిక వర్గం ఈ ప్రమాదాన్ని అడ్డుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగ, కార్మిక వర్గాలు జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మిక శక్తిని ప్రభుత్వానికి చూపించాల్సిన అవసరం ఉందన్నారు. జనరల్ బాడీ సమావేశంలో మండల కన్వీనింగ్ నూతన కమిటీ ఎంపిక ఏక గ్రీవంగా జరిగింది. కన్వీనర్‌గా స్థానిక సీఐటీయూ నాయకులు వై సురేష్ ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొమర రమణ, చంద్రకళ, స్థానిక నాయకులు వేముల వెంకట్రావు ఒత్తుల మహేష్‌పాల్గొన్నారు.

నరసరావుపేట మండల ఏఓగా శాంతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐ.శాంతి

నరసరావుపేట మండల వ్యవసాయ అధికారిగా ఐ.శాంతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆమె సాధారణ బదిలీలలో భాగంగా నరసరావుపేట మండలానికి విచ్చేశారు. ఇప్పటి వరకు నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.నరేంద్ర బాబు కొల్లూరు మండల వ్యవసాయ అధికారిగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ శాంతి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సాగు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతుల కు అందుబాటులో ఉండి సాగుకు సంబంధించిన సలహాలు, సూచనలు అందజేస్తామన్నారు.

సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన కల్పించండి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ అరుణ్‌బాబు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

హాజరైన ఇంజనీర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలు తమ ఇళ్లలో ఉచితంగా 25 ఏళ్ల పాటు నిరంతరాయ విద్యుత్ పొందడమే గాక అదనపు విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్ముకుని సొమ్ము చేసుకునే అవకాశం ఉన్న సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నాటికి పల్నాడు జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ రిజిస్ట్రేషన్లు లక్ష పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 100 శాతం రాయితీ, బిసిలకు రూ. 98 వేలు, ఇతరులకు రూ.78వేలు రాయితీతో ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ అందించే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 10వేల సాధారణ విద్యుత్ కనెక్షన్లు పీఎం సూర్యఘర్ పథకంలో భాగమయ్యే లక్ష్యంతో విద్యుత్ శాఖ అధికారులు పని చేయాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన అప్లికేషన్ నమోదు, సోలార్ పానెల్ బిగించుట, గ్రిడ్ అనుసంధానం గురించి సమీక్ష చేస్తూ తక్కువ దరఖాస్తులు నమోదు చేశారని అన్నారు. పల్నాడు జిల్లాకు సంబంధించి ఈనెల చివరకు లక్ష దరఖాస్తులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రతి ఎనర్జీ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ వరకు రోజు కనీసం పది అప్లికేషన్లు నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ ప్రక్రియను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు సంబంధిత విద్యుత్ సిబ్బందితో పర్యవేక్షించాలని సూచించారు. సోలార్ పానెల్స్ బిగించే వెండర్స్‌తోనూ సమీ క్షించి వినియోగదారులకు త్వరితగతిన పానెల్స్ ఏర్పా టు, బ్యాంక్ రుణసదుపాయం సంబంధిత విషయాలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లక్ష్యం మేరకు పని చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సమావేశంలో విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా ఎస్‌ఇ పి.విజయ్‌కుమార్, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్లు సి.హెచ్ రాంబొట్లు, సింగయ్య, వై. ఏడుకొండలు, సీనియర్ అక్కౌంట్ అధికారులు వెంక టేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలేయ మార్పిడి చికిత్సకు సిఎంఆర్‌ఎఫ్ సాయం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి కాలేయ మార్పిడి చికిత్స చేయించు కున్న వడ్లమూడి హరికృష్ణ అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.10లక్షల చెక్కును శుక్రవారం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అందజేశారు. హరికృష్ణ ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాలేయ మార్పిడి చికిత్స చేయించుకున్నారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ హరికృష్ణ కుటుంబం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఆంజేయులు

నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయని ప్రభుత్వం

నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్రావు

వినతిపత్రం తీసుకుంటున్న డిటి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నల్ల బర్లి పొగాకును కొనమని ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి అనేక ఉద్యమాలు, ధర్నాలు నిర్వహించగా మొదట కంపెనీల చేత కొనిపిస్తామని చెప్పి చివరకు ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా మంచి పొగాకును రూ.12 వేలకు, రెండో రకం పొగాకును రూ.6 వేలకు కొంటామని చెప్పి మూడు నెలలైనా ఇంత వరకు కొనుగోలు ప్రారంభించలేదని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజ మోహన్రావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యలయం వద్ద రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, అధికారులు సైతం కొనుగోలు ప్రారంభించేలాగా చర్యలు తీసుకుంటామని చెబుతూ కాలయాపన చేస్తున్నారే గానీ ఒక కింటా పొగాకు కొన్నది లేదన్నారు. రెండు వారాల కిందట మార్క్ ఫెడ్ ద్వారా ప్రధాన సెంటర్లలో ఉన్న మార్కెట్ యార్డులలో పొగాకు కొనుగోలు ప్రారంభిస్తామని చెప్పి నాలుగైదు రోజుల కిందట ఒక క్వింటా, రెండు కింటాలు కొన్ని కేంద్రా ల్లో నామమాత్రంగా కొనుగోలుచేసి చేతులు దులుపు కున్నారని చెప్పారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి న్యాయమైన ధరకు కొనుగోలు ప్రారంభించి ఉన్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహాశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం ఇచ్చారు. దీనికి స్పందించిన ఆయన వెంటనే ఇది ఉన్నతా ధికారులు దృష్టికి తీసు కెళ్తానన్నారు. కార్యక్రమంలో తాళ్లూరి బాబురావు, పేరు బోయిన వెంకటేశ్వర్లు, టీ. ప్రతాపరెడ్డి రైతులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

రూ 44.50 లక్షలతో కల్వర్టుల నిర్మాణం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతలో రాజీపడకుండా చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ శుక్రవారం బాలయ్యనగర్, 9, 5 వార్డులలో పర్యటించారు. నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాలయ్యనగర్‌లోరూ. 11.50 లక్షలతో పూర్తయిన కల్వర్టు, మేజర్ కాలవలు పుడిక తీసే పనులు, 31 వ వార్డులో సింధూ స్కూల్ వద్ద రూ.33 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు పనులు, రూ.40 లక్షలతో సత్తెనపల్లి రోడ్డు స్టేడియం వద్ద పెద్ద కాలువ, గుంటూరు రోడ్డు ప్రాంతాల్లో ఉన్న కాలువల పూడికతీత ఆధునికరణ పనులను స్టేడియం వద్ద అన్న క్యాంటీన్ నిర్వహణ ను పరిశీలించారు. అనంతరం ఆహార నాణ్యతపై అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు.

రూ 18.75 లక్షలతో మంచినీటి పైపులైన్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ

పట్టణంలో 9వ వార్డులో రూ .8.75 లక్షలతో సైడ్ డ్రైన్ల నిర్మాణం 5వ వార్డు క్రిస్టియన్ పేటలో రూ,10 లక్షలతో మంచినీటి పైపుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు వాసిరెడ్డి రవి, ఏఎంసి చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు, డిఈ రఫీక్, నాయకులు షేక్. పీర్ సాహెబ్, మన్నన్ షరీఫ్, కోవూరిబాబు, రెహమాన్, ఎస్.కె.ఖాసిం సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైర్ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి పంచాయతీ పరిధిలోని ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో శుక్రవారం పల్నాడు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట అగ్నిమాపక కేంద్రం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎంవి. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించవలసిన జాగ్రత్తలు, సహాయచర్యలు, అపాయ సమయంలో తొందరగా, చురుకుగా స్పందించాల్సిన ప్రాధాన్యతపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అగ్ని మాపక సిబ్బంది వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దివి శేషసాయి, వైస్‌ప్రిన్సిపాల్ యెండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాధ్, సాయిబాబా, సాయి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లకు15 ద్విచక్ర వాహనాల అందజేత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాకు నూతనంగా కేటాయించిన 15 ద్విచక్ర వాహనాలకు పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆయా పోలీస్ స్టేషనులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆదేశానుసారం 14 అపాచీ బండ్లు, ఒక బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ ద్వారా పల్నాడు జిల్లాకు కేటాయించారు. వీటిని ట్రాఫిక్ రెగ్యులేషన్ విధులకు వాడటానికి పోలీస్‌స్టేషన్‌కు అందజేసినట్లు ఎస్పీ తెలిపారు.

సామాన్యులకు భారంగా స్మార్ట్ మీటర్లు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్మార్ట్ మీటర్లు భవిష్యత్‌లో సామాన్యులకు భారంగా మారతాయని, షాక్ మీటర్లుగా రాబోయే రోజుల్లో తారుమారవుతాయని సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. అదానీ స్మార్ట్ మీటర్లు, ఆస్తి పన్నుల భారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి కరపత్రాల ద్వారా సిపిఎం నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించింది. స్మార్ట్ మీటర్లు షాక్ మీటర్లుగా రాబోయే భవిష్యత్తులో ప్రజలకు భారం అవుతుందని పార్టీ నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. పగలు, రాత్రులు వినియోగిస్తే

ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు కె.వి.ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి

విద్యుత్ నేరుగా ఎన్ని యూనిట్లు వాడుకున్నారో ఆ మీటర్ల ద్వారా తెలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో వాడుకునే విద్యుత్ చార్జీలు లెక్కకట్టి, ప్రీపెయిడ్ పద్ధతిలో ముందుగానే డబ్బులు చెల్లించి, రీచార్జి చేయించుకునే పద్ధతి అమలు చేయటానికి స్మార్ట్ మీటర్లు రూపొందించారని తెలిపారు. ఈ ప్రమాదం ఉందని ముందుగా తెలియబట్టే ఎన్నికలప్పుడు వాటిని బిగించకుండా అడ్డుపడి పగలగొట్టమని ప్రచారం చేసినట్లు గుర్తుచేశారు. అంతేకాకుండా ఆస్తి ఆధారిత పన్ను వసూళ్లు ప్రజలపై మోపడం సరికాదని, ఎన్నికలప్పుడు చెప్పిన మాటలకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. రాజకీయాల్లో విలువలు పాటించకపోతే ప్రజలకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం పోతుందని చెప్పారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి, ఎస్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ జియావుద్దీన్

తల్లిదండ్రుల్ని నిర్లక్ష్యానికి గురిచేయటం తగదు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

తల్లిదండ్రులను నిర్లక్ష్యానికి గురిచేయ వద్దని జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ అన్నారు. స్థానిక రామన్నపేటలో ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవంపై న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు మనకు జ్ఞానాన్ని , అనుభవాన్ని అందించే వారని కానీ నేటి సమాజంలో వఅద్దులు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా నిర్లక్షానికి గురి అవుతున్నారని అన్నారు. కొంతమంది పిల్లలు వారి స్వార్ధానికి వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసి పట్టించుకోకుండా వదిలేస్తున్నారని తెలిపారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించడానికి కొన్ని చట్టాలు అమలులో ఉన్నాయని వాటి ద్వారా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారు పిల్లలకు బహుమతిగా ఇచ్చిన ఆస్తులను రద్దుచేసి తిరిగి తల్లిదండ్రులకే సంక్రమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ప్రముఖ మానసిక వికాస నిపుణులు, వృద్ధులు పాల్గొన్నారు.

కష్టంలో అండగా...
డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్

మంగళగిరి - రూరల్

తన వద్ద పని చేసే డ్రైవర్ మృతి చెందటంతో చలించి పోయిన రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ చావలి సునీల్ డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచారు. డ్రైవర్ తల్లిదండ్రులను తన కార్యాలయానికి పిలిపించి రూ.4లక్షలు ఆర్థిక సాయం అందజేసి చేయూతనిచ్చి, మానవత్వానికి చిరునామాగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. ఏలూరుకు చెందిన జక్కుల ప్రకాష్ బాబు (22) కొద్ది కాలంగా సమాచార కమిషనర్ సునీల్ వద్ద కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత నెల 31న జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాష్ మృతి చెందాడు. డ్రైవర్ కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో తన నెల జీతంతో పాటు మిత్ర బీందం నుండి రూ.4 లక్షలు సేకరించారు. చెక్కును ప్రకాష్ తండ్రి నరసింహారావు, తల్లి భారతీలకు కమిషనర్ శుక్రవారం అందజేశారు.

హెల్మెట్లు అందజేత

తన వద్ద పనిచేసే డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దుర్ఘటనను జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే ద్విచక్ర వాహన చోదకులకు చావలి సునీల్ తెలియజేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ, హెల్మెట్లను ఉచితంగా అందజేసి వాటిని ధరించి వాహనాలపై రాకపోకలు సాగించాలని సూచించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి

జూలై 24, 25 తేదీల్లో గుంటూరులో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. శుక్రవారం ఉదయం ప్రకాష్ నగర్ సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జరిగిన కార్మికులతో గ్రూపు సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లి ప్రాంతంలో నిరంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న కార్మిక సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం అని పేర్కొన్నారు. అనేక మందికి నష్టపరిహారాలు గుర్తింపు కార్డులు వివాదాల పరిష్కారాలు చేస్తూ నిరంతరం భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చెప్పారు. కార్మిక సమస్యపై పనిచేస్తున్న కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు తాడేపల్లిలోని భవన నిర్మాణ కార్మికులు అందరూ సభ్యులుగా చేరి మీ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు మేస్త్రీలు అనిల్ కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి దుర్గారావు

కోతలకు గురైన గట్లకు తక్షణ మరమ్మతులు

దుగ్గిరాల వద్ద కాలువను పరిశీలిస్తున్న జల వనరుల శాఖ అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

డెల్టా ప్రాంతంలో కోతలకు గురైన కాలువ గట్లకు తక్షణ మరమ్మత్తులు చేయనున్నట్లు దుగ్గిరాల సెంటర్ సబ్ డివిజన్ డిఈ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పాత లాకుల వద్ద శుక్రవారం కోతులకు గురైన కాలువ గట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా చివరి ప్రాంతం వరకు సక్రమంగా సాగునీరు అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తుంగభద్ర కాలువ కుడి వైపు గట్టు కోతకు గురై ఉండటంతో పది లక్షల రూపాయలతో తక్షణ మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. జులై నెలలో ఖరీఫ్ సీజన్ కు కాలువలకు నీరు విడుదల చేస్తారని ఈ లోపు డెల్టా కాలువల మరమత్తు పనులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే కొన్ని పంట కాలువలకు పూడికలు తీయడం గట్లు ప్రతిష్టపరచడం షట్టర్ల మరమ్మతులు పూర్తయినట్లు తెలిపారు. డెల్టా కాలువలకు అత్యవసర మరమ్మతులు చేపట్టిన దశలో అకాల వర్షాలు అడ్డంకిగా మారాయిని తెలిపారు. గురువారం నిజాంపట్నం పడమర కాలువ గట్టుపై యున్న కంప తొలగిస్తుండగా వర్షం కురవడంతో పనులు నిలిచిపోయాయి దీనితో వర్షాలు తగ్గిన వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కె.లక్ష్మీనారాయణ, ఐ జి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో మరిన్ని వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, మంగళగిరి ఎయిమ్స్ పాలక మండలి సభ్యులు వల్లభనేని బాలశౌరి కోరారు. ఢిల్లీలో కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ పుణ్య శ్రీవాత్సవ, జాయింట్ సెక్రటరీ అంకితా మిశ్రా బుందేలాతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో 25 లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మంది రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించి రాష్ట్రంలోనే నెంబర్ ఒన్ ఆసుపత్రిగా పేరుగాంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్నందున ఎటువంటి రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అవసరమైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. క్యాన్సర్ బాధితులను ఆదుకునేందుకు క్యాన్సర్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుని ప్రజా మన్ననలను పొందేలా తమ వంతు కృషి చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు.

ఢిల్లీలో కేంద్ర సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమైన ఎంపీ బాలశౌరి

అక్షరాభ్యాసం చేపిస్తున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మంగళగిరి పరిధిలోని పెనుమాక సెక్టార్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కృష్ణనగర్ (7), నులకపేట అంగన్వాడీ కేంద్రంలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ మంగళగిరి పెనుమాక సెక్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పి.శిరోమణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని తప్పనిసరిగా తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని చెప్పారు. అక్షరాలు నేర్చుకునే వయసులో వారిని పనికి పంపించవద్దని సూచించారు. కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, కుమారి, సుజాత, లీలా, నిర్మల దేవి, యేసు మణి, వెంకటేశ్వరమ్మ, అశ్వని, ఆయాలు, స్థానికంగా ఉన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెన్త్ మెరిట్ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - చేబ్రోలు

నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతిలో అత్యధిక మార్కులు 500 పైగా సాధించిన 21 మంది విద్యార్థులకు అభినందన సభ శుక్రవారం నిర్వహించిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాయల సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. 2025 పదో తరగతిలో 84 శాతం ఉత్తీర్ణత సాధించి, 21 మంది 500 పైగా మార్కు సాధించారన్నారు. దాత చుండూరు భాస్కర్ రావు విద్యార్థులకు ప్రోత్సాహకంగా పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు, పసుపులేటి గణేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వి.నాగమల్లేశ్వరరావు పూర్వ విద్యార్థి వెలగా పవన్‌కుమార్, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరావు, జె.విశ్వేశ్వర రావు, సిహెచ్. నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా హాజరు కావాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు కావాలి, సామర్థ్యల ఆధారంగా విద్యాబోధన చేయాలని కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి.పార్వతి అన్నారు. నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పనితీరు ఉపాధ్యాయుల పనితీరుని విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఆమె పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు రోజు హాజరుకావాలని ఏ రోజు పాఠ్యాంశాలు ఆరోజు చదువుకోవాలని తెలియని విషయాలు ఉపాధ్యాయునికి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్టు పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు, సమగ్ర శిక్ష అధికారులు,ఎఎస్ఓ కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మండలంలోని ఇసప్పాలెం గ్రామంలో వాసవి ఆర్యవైశ్య అన్న దాన సత్రంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. శంకర నేత్రాలయ, తడికమళ్ల వారి కుటుంబ సభ్యులు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో శంకర నేత్రాలయ వైద్యులు నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 19వ తేదీ వరకు ఏడు రోజులపాటు కంటి పొరలను పరిశీలిస్తామని, అవ సరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కపిలవాయి విజయ్‌కుమార్, స్థానిక నాయకులు వైద్యులు పాల్గొన్నారు.

ఏవోగా బాధ్యతలు చేపట్టిన కట్టా లక్ష్మారెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండల వ్యవసాయాధికారిగా కట్టా లక్ష్మారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాచర్ల నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయన గతంలో ఏడు సంవత్సరాల పాటు ఇక్కడ పని చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన బి.బ్రహ్మారెడ్డిని బ్రట్టిపోలుకు బదిలీ చేశారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈకేవైసీ చేయించుకోవాలని లేకపోతే అన్నదాత సుఖీభవకు అనర్హులన్నారు.

బీసీ సంక్షేమ హాస్టళ్లకు వార్డెన్లు నియామకం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే బీసీ బాలుర హాస్టళ్లకు యు.జ్యోతిర్మయి బీసీబాలికల వసతి గృహానికి కొచ్చర్ల సుశీలను నియమించారు. ఈ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి ఉత్తర్వులు జారీ చేశారు.

15న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - దుర్గి

కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15వ తేదీన మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పంగులూరి పుల్లయ్య శుక్రవారం తెలిపారు ఈ వైద్య శిబిరానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలు మాచర్ల పార్లమెంటు సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవు తారని ఆయన తెలిపారు. గుంటూరు ఆర్క హాస్పిటల్, పిడుగురాళ్ల ఉన్నం హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నా మన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ అరుణబాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ - శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో శనివారం రాజాగారి కోటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు హాస్పిటల్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడెల శివరామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గం.లకు ప్రారంభమయ్యే ఈ నేత్ర వైద్య శిబిరాన్ని నరసరావుపేట పరిసర ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూలి అందక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూలీలతో ఇంటి వద్ద మాట్లాడుతున్న రవిబాబు

పొగాకు కొనుగోలు జరగక కూలి పూర్తిగా అందక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవిబాబు శుక్రవారం అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో నెహ్రూ నగరం తూర్పు మాలపల్లి, వెంగలరెడ్డినగర్, ఆది ఆంధ్ర కాలనీ, రాగన్నపాలెం, ఎన్టీఆర్ కాలనీ, కృష్ణారెడ్డి డొంక ప్రాంతాల్లో పర్యటించామని తెలిపారు. రవిబాబు మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పొగాకును కంపెనీలు సకాలంలో పూర్తిగా కొను గోలు చేయనందున రైతులు, వ్యవసాయ కూలీలకు రావలసిన కూలి పూర్తిగా అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం వద్ద ఉన్న మొత్తం పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం యంత్రాంగాన్ని సన్నద్ధం చేసి కొనుగోలు ప్రారంభించి వెంటనే రైతాంగానికి డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొగాకు కొనుగోలు సరిగా జరగకపోవడం వలన పొలాల దుక్కులు దున్ని వ్యవసాయ పనులు ప్రారంభం కావలసిన తరుణంలో పనులు లేక కూలీలు ఇళ్ల దగ్గరే ఉంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో పట్టణంలో ఉన్న వ్యవసాయ కూలీలకి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలనీ, లేకుంటే పట్టణాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులను సమీకరించి ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి సాతులూరి లూథర్ పాల్గొన్నారు.

పొదుపు ద్వారానే ఆర్థికాభివృద్ధి

మండల అభివృద్ధి అధికారి ఎస్.స్వరూపరాణి

ఖాతాదారులతో స్వరూపరాణి, ఇతరులు

ప్రజాశక్తి - నాదెండ్ల

ప్రతి వ్యక్తి సంపాదనలో ఇరవై శాతం పొదుపు చేయడం పాటించాలని నాదెండ్ల మండల అభివృద్ధి అధికారి ఎస్.స్వరూపరాణి అన్నారు. శుక్రవారం స్థానిక నాదెండ్ల మండల అభివృద్ధి కార్యాలయం మీటింగ్ హాలులో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్(ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు)పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వరూపరాణి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడమనేది పొదుపు ద్వారానే సాధ్యమని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని మహిళలు పారిశ్రామికులుగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ వర్క్‌షాప్‌కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తన సిబిల్ స్కోరు పెంచుకోవాలన్నారు. స్థానిక బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పొందే ప్రతి రుణాన్ని తప్పక చెల్లించి, తిరిగి రుణం పొందే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, ఏపిఎం రమేష్, ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరావు, రిసోర్స్ పర్సన్లు షేక్ బాజీ, తురకా మంగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఆర్.సాంబశివరావు, బి.హేమలత, బి. సుధ, శౌరయ్య,నాగేశ్వరరావు, వివిధ సంఘాల యానిమేటర్స్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

18న రక్తదాన శిబిరం

ఎస్‌బిఐ మేనేజర్ సతీష్‌కుమార్

ప్రజాశక్తి - మాచర్ల

సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ సతీష్‌కుమార్

జూలై ఒకటవ తేదీ ఎస్‌బిఐ ఆవిర్భావదినోత్సవాన్ని పుర స్కరించుకుని స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి ఆవరణలో ఈనెల 18న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ ఎం.సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ 1806కు ముందర బ్యాంక్ ఆఫ్ కల కత్తా, బ్యాంక్ ఆఫ్ మద్రాస్, బ్యాంక్ ఆఫ్ బెంగాల్ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 1806లో ఇంపీ రియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పడిన బ్యాంక్‌లో పైమూడు బ్యాంక్‌లను విలీనం చేసినట్లు తెలిపారు. స్వాతంత్రం తరువాత 1955 లో పార్లమెంట్ చట్టం ద్వార ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జూలై ఒకటవ తేదీకి ఎస్‌బిఐ ఏర్పడి 70 సంవత్సరాలు అవుతుందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రెడ్ క్రాస్‌సొసైటీ సహ కారంతో 70వేల యూనిట్ల రక్తాన్ని సేకరించేందుకు తమ బ్యాంక్ నిర్ణయించినట్లు తెలిపారు. తమ బ్యాంక్ ఖాతా దారు లు, వ్యాపారులు, సామాజిక అవగాహన ఉన్నవారు, రక్తదానం పట్ల ఆసక్తి ఉన్నవారు ఈ క్యాంప్‌లో పాల్గొని రక్తం ఇచ్చి క్యాంప్‌ను విజయవంతం చేయాలని కోరారు.ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు ఆశోక్‌కుమార్, పున్నారావు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రెండవ శనివారంవిద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు, లైన్ల మరమ్మత్తులు, ట్రీ కటింగ్ కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు డిఈఈ అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయాన చిలకలూరిపేట టౌన్1 పరిధిలోని యన్‌ఆర్‌టి సెంటర్, గాంధీపేట, సుబ్బయ్యతోట, చీరాల రోడ్, మద్దినగర్, కొమరవల్లి పాడు టౌన్ 2 పరిధిలోని సుభానినగర్, రాగన్నపాలెం, గుండయ్య తోట, బొందిలి పాలెం, ఆవులదొడ్డి, వడ్డెరపాలెం, పురుషోత్త పట్టణం, అడ్డరోడ్డు, సుగాలి కాలనీ, భావానారుషి నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుండి మధ్యా హ్నాం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని మానుకొండవారి పాలెం, మిట్టపాలెం, గొట్టిపాడు, దండమూడి, నాగబైరు వారి పాలెం, గుదేవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, పసుమర్రు, మద్దిరాల, మురికిపూడి, గంగన్నపాలెం, గోవిందపురం, కమ్మవారిపాలెం, కోమట నేనివారి పాలెం, యడవల్లి గ్రామాలకు ఉదయం 9 నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. యడ్లపాడు, నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 8 నుండి మధ్యాహ్నాం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారనీ, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

ప్రజావేదికలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు కోసం 68 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమం, మెరుగైన పాలనే లక్ష్యంగా "ప్రజావేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రజా వేదికలో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రజల వ్యక్తిగత, సామాజిక పరమైన అపరిష్కృత సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజల నుంచి 68 అర్జీలను స్వీకరించారు. రేషన్ కార్డులు, నూతన గృహాలు, ఇండ్ల స్థలాల మంజూరు కొరకు ప్రజలు అర్జీలు అందించారు. నియోజకవర్గ, మండల ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తల్లులు

తల్లుల ఖాతాలో తల్లికి వందనం జమ

ప్రజాశక్తి - పెదకూరపాడు

తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే వారి అందరికీ రూ. 15వేలు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం వారి వారి ఖాతాల్లో నగదు జమ అయింది. ఈ సందర్భంగా తల్లులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ టిడిపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇతర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్, షేక్ హసీనా, ఆయేషా, జహీదా, సల్మా, సాజిదా, బషీరున్, ఆసిఫా, అర్తిమళ్ళ సుజాత, రజిని, వడ్లమూడి లక్ష్మి, వడ్లమూడి బుజ్జి, నంబూరి పుష్ప, అర్దిమల్ల పద్మావతి, శ్రీలక్ష్మి, రాచమంటి మస్తానమ్మ, బాజీ, రాచ మంటి సుధ, హైమావతి, ఫాతిమా, ఫాతిమున్, మహ బూబ్, జాన్వి పాల్గొన్నారు.

కోటమ్మ బాయికి ట్రైసైకిల్ అందజేసిన సరోజిని

వికలాంగురాలికి ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్నేహం, సేవా దృక్పథంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పని చేస్తోందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సుగాలీ కాలనీకి చెందిన కోటమ్మ బాయి అనే దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేశారు. స్థానిక స్వాతి జ్యువలర్స్ అధినేత కొత్తూరి సూర్య నారాయణ అందించిన ఆర్థిక సహకారంతో అందజేసినట్లు సరోజిని తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పు తీసుకు రావడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ తియ్యగూర రమాదేవి, డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

ప్రజాశక్తి - గుంటూరు

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు కూడా మాన్యువల్ విధానంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరుతూ జెడ్పీ ప్రాంగణంలోని కౌన్సెలింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నగర అధ్యక్షులు యు.మహంకాళరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నా గుంటూరు జిల్లాలోని గుంటూరు, మంగళగిరి కార్పొరేషన్లలోని ఎస్‌జిటిలకు మాత్రం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్, మున్సిపల్ మేనేజ్‌మెంట్లలోని ఎస్‌జిటిలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు మాత్రం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించటం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తమకు కూడా మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. గుంటూరు నగరం, ఎంటిఎంసి కార్పొరేషన్ల పరిధిలో సుమారు 250 మంది ఎస్‌జిటిలకు కూడా మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

నేడు విద్యుత్ సరఫర నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఉప విద్యుత్ కేంద్రాలు మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలిగించడం కారణంగా తెనాలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఏర్పడు తుందని ఎపిసిపిడిసియల్ ఆపరేషన్ సబ్ డివిజనల్ కార్యాలయం తెనాలి డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

కొల్లిపరలో..

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని కొల్లిపర సబ్ స్టేషన్ , మున్నంగి సబ్ స్టేషన్ అన్నవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం మండలంలోని 20 గ్రామాలలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్తు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ నిలిపివేస్తున్నారు. కావున ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయనకోరారు

మేడికొండూరులో...

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పలు గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి పుల్లారెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లైన్‌లకు చెట్లు తొలగింపులు భాగంగా క్లియరెన్స్ మెయింటినెన్స్ చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

నేడు పలుచోట్ల యోగాంధ్ర

ప్రజాశక్తి - తెనాలి

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని సచివాలయాలు, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, క్రీడా ప్రాంగణాలలో శనివారం యోగ నిర్వహిస్తున్న కమిషన్ బి. శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య పరి రక్షణకు ఉపకరించే యోగాంధ్ర కార్యక్రమాలలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల నూతన ఎంపీడీవోగా శివ సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా చీరాలలో విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం బదిలీలలో భాగంగా ఫిరంగిపురం వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి, విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

కృత్రిమ అవయవాల పంపిణీలో రోటరీ మరో ముందడుగు..

ప్రజాశక్తి - మంగళగిరి

కృత్రిమ అవయవాల పంపిణీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి మరో ముందడుతు వేసింది. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబిలీ హిల్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సర్వీసు ప్రాజెక్టు 'శ్రీ పాదం' ద్వారా 127 మంది దివ్యాంగులకు 'ప్రభా ఫుట్' కృత్రిక కాళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. జూన్ 9వ తేదీ నుండి మంగళగిరి వీటిజేఎం & ఐవిటిఆర్ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన క్యాంపులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యంగులు కోల్పోయిన కాలి కొలతల అనుగుణంగా కృత్రిమ కాళ్ళను రూపొందించి శుక్రవారం ఉదయం వాటిని లబ్దిదారులకు అమర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమాన్ని రోటరీ జిల్లా 3150 గవర్నరు ఎలెక్ట్ డాక్టర్ రాంప్రసాద్ ప్రారంభించారు. 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్టుకు బిజిర్ మైనింగ్ & ఇన్‌ఫ్రా లిమిటెడ్ వారు 12 లక్షల రూపాయలు సాయం చేశారని రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదైనప్పటికీ, 127 మంది దివ్యాంగులకు కొత్త జీవితం ఇవ్వగలుగుతున్నందుకు తమ

కృత్రిమ కాళ్లు అమర్చిన వారితో రోటరీ క్లబ్ ప్రతినిధులు

క్లబ్ సభ్యులందరూ ఎంతో సంతోషంతో ఉన్నట్లు ప్రాజెక్ట్ చైర్మన్ అనిల్ చక్రవర్తి తెలియచేసారు. రోటరీ జిల్లా 3150 గవర్నరు ఎలెక్ట్ డాక్టర్ రాంప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబిలీ హిల్స్ అధ్యక్షులు విసిరెడ్డి బాలకోటి రెడ్డి, రవి వడ్లమాని, అన్నే రత్న ప్రభాకర్, పలువురు దాతలు ప్రసంగించారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందే మురళి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఉపాధ్యక్షులు పారేపల్లి నిరంజన్ గుప్త, డైరెక్టర్లు ప్రగడ రాజశేఖర్, గోలి శ్రీకాంత్, కేవీస్ ప్రకాశరావు, అందే రేవంత్, అందే రేవంత్ కుమార్, కాపరౌతు సుందరయ్య, రావేల శ్రీనివాసరావు, సభ్యులు గుంటి నాగరాజు, మునగపాటి నాగరాజన్, చనుమోలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన

వృద్ధులకు హక్కులపై అవగాహన కల్పిస్తున్న పారా లీగల్ వాలంటీర్

ప్రజాశక్తి - మంగళగిరి

వృద్ధులకు, సీనియర్ సిటిజన్స్‌కు వారి హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు. పాత మంగళగిరిలో కృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం మంగళగిరి లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ డి.నరసయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన హక్కులు పథకాల గురించి వివరించడం జరిగింది. ఇటీవల కాలంలో తల్లిదండ్రుల నుంచి ఆస్తి హక్కులను పొంది వారి బిడ్డలు తల్లిదండ్రులను స్మశానములో నడిరోడ్లపై వదిలేస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో బాధాకరమైన విషయం ఇలాంటి పరిస్థితుల్లో వఅద్ధాశ్రమాలు కొండంత భరోసా ఇస్తున్నాయి అన్నారు. ఎవరైనా తల్లిదండ్రుల ఆస్తిపాస్తులను తీసుకొని కుమార్తెలు కుమారులు వారిని అనాధలుగా వదిలివేస్తే వారి ఆస్తులను మళ్లీ తిరిగి తల్లిదండ్రులకు తిరిగి రాసే చట్టాలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ మల్లవరపు సందీప్, చంద్ర, షేక్ రహిమ, మల్లవరపు రామ్మూర్తి, ఆశ్రమము మేనేజర్ శంకర్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి- తాడేపల్లి

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకుందని సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. సీనియర్ నాయకులు కేళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సమావేశంలో చింకా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

పత్రాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ పి.కోటేశ్వరరావు

ప్రజాశక్తి - కొల్లిపర

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన ఎడల కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పి.కోటేశ్వరావు అన్నారు. శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వాహన పత్రాలు అన్ని వాహనాల్లోనే ఉంచాలన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఇస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

192వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 192 రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో మొలక శారద, దామవరపు సువర్ణ కుమారి, దేరంగుల రమణమ్మ, వై.రమాదేవి, షేక్ ఇమాంబీ కూర్చున్నారు. దీక్షలను సీఐటీయూ నాయకుల వేముల దుర్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిమెంట్ ఫ్యాక్టరీ బాధితుడు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ ప్రకటించడం వల్ల కార్మికులు వారి కుటుంబాల్లో ఉన్న ఆడపిల్లల వివాహాలను కూడా వాయిదా వేసిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మికులకు నష్టపరిహారం అందే విధంగా ప్రజల చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, షేక్ ఇస్మాయిల్, షేక్ బాషా, వై.సాంబశివరావు, బి.సూర్యప్రకాష్, దేవరాజు, ఆరిఫ్, పిచ్చయ్య, నారదాసు. సుబ్బారావు మరియు మహిళలు పాల్గొన్నారు.

ప్రాతూరులో టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ఏంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో గురువారం టిడిపి, జనసేన నాయకులు కేక్ కటింగ్ నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. నేటినుండి తల్లికి వందనంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థులకు 15వేల రూపాయలు తల్లుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని, ఇది మంచి ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి సంకూరు నాని, మంగళగిరి నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ కార్యదర్శి చొక్కా ఫ్రాన్సిస్, గ్రామ టిడిపి అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, జనసేన గ్రామ అధ్యక్షులు శంకరు విజయసాగర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, తెలుగు యువత నాయకులు డోకిపర్తి మోజేష్, జనసేన గ్రామ కార్యదర్శి కళ్యాణం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ రత్న ప్రజ్ఞాచారిని అభినందించిన జిల్లాపరిషత్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి - తెనాలి

మండల పరిధిలోని కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీరత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారిని గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అభినందించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన ప్రజ్ఞాచారి తన స్వీయ రచన 'దళిత ఘోష' కావ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా క్రిస్టీనా మాట్లాడుతూ మధురకవి నూతక్కి అబ్రహం సాహితీ వారసత్వాన్ని కుమారుడిగా ప్రజ్ఞా చారి స్వీకరించి, దానిని కొనసాగించటం అభినందనీయం అన్నారు. ఇటువంటి కవులను ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రోత్సహించాలన్నారు.

డిఎస్సీ పరీక్షలకు 96.91 శాతం హాజరు

పల్నాడు డిఇఓ ఎల్.చంద్రకళ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెగా డి.ఎస్.సి 2025 పరీక్షలు శుక్రవారం నరసరావుపేట పట్టణ పరిసర ప్రాంతాలలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏపి మెగా డి.ఎస్.సి-2025 ఉదయం సెషన్ -1 నందు 875 మంది అభ్యర్థులకు గాను 848 మంది (96.91 శాతం) మధ్యాహ్నం సెషన్ -2 నందు 672 మందికి గాను 598 మంది (88.98 శాతం) పరీక్షకు హాజరు అయ్యారని వివరించారు. మాస్ కాపీయింగ్ కు ఎటువంటి అవకాశం లేకుండా అన్ని విధాలా చర్యలు చేపట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్ లు మూసి వేయించామన్నారు.

జిఎంసి ఎంహెచ్ఓ మాతృశాఖకు సరెండర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ విధుల్లోనిర్లక్ష్యవైఖరి కారణంగా గుంటూరు నగరపాలక సంస్థ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) డాక్టర్ ఎం.రవిబాబును తమ మాతృశాఖకు సరెండర్ చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్యం పరిరక్షణలో ఈ విభాగం ఎంతో కీలకమైనప్పటికీ ఎంహెచ్ఓ తన పనితీరు మెరుగుపర్చుకోలేదన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సూచించినా పర్యవేక్షణ లోపం కొనసాగుతున్నందున మాతృశాఖకు తక్షణం సరెండర్ చేస్తున్నామని తెలిపారు. అలాగే పరిపాలన అవసరాల రీత్యా గుంటూరు తూర్పు నియోజకవర్గానికి రామారావు, పశ్చిమ నియోజకవర్గానికి సోమశేఖర్‌ను ఇన్‌ఛార్జి ఎంహెచ్ఓలుగా నియమించినట్లు చెప్పారు.

ఏఈలకు షోకాజు నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో మున్సిపల్ ట్యాప్ కనెక్షన్ల మంజూరులో నగరపాలక సంస్థ ఆదాయానికి గండి పడేలా వ్యవహరించిన ఏఈలు పి.వెంకటేశ్వరరావు, కె.సాంబశివరావులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిఎంసి ఆదాయానికి నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని కమర్షియల్ లేదా బహుళ అంతస్తు భవనాలు, నివాస గృహాలకు సాదారణ ఫీజులకు 3 రెట్లు డొనేషన్, నీటి చార్జీలను విధిస్తూ, మీటర్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కానీ ఆయా నిబందనలు పాటించకుండా ఏఈలు పి.వెంకటేశ్వరరావు, కె.సాంబశివరావులు ట్యాప్ కనెక్షన్ల కోసం తమ లాగిన్‌ల ద్వారా తుది మంజూరు కోసం ఫైల్ పంపారన్నారు. నగరపాలక సంస్థకు ఆర్థిక నష్టం కల్గించేలా వ్యవహరించిన ఏఈలకు 3 రోజుల్లో సమాధానం ఇవ్వాలని షోకాజ్ నోటీసులు జారీ చేశామని, వారు ఇచ్చే సమాధానం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వికలాంగుల సాధికారత అవార్డుల కోసం దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

వికలాంగుల సాధికారత జాతీయ అవార్డ్స్-2025 కోసం వికలాంగుల, ట్రాన్స్‌జెండర్స్, వృద్ధుల సంక్షేమశాఖ అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు స్టెప్ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల సిఇఒ ఆర్.చంద్రముని ఒక ప్రకటనలో తెలిపారు.అవార్డులకు దరఖాస్తు చేసుకోదలచిన వారు మే 15 నుండి జూన్ జులై 15 వరకూ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో www.depwd.gov.in, రాష్ట్రీయ పురస్కార్ అవార్డు పోర్టల్‌లో www.awrds.gov.in అభ్యర్థులు వెంటనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్స్

స్థానిక టిజెపిఎస్ కాలెజి అధ్యాపకులకు శుక్రవారం 'ఏఐ టూల్స్ ఫర్ టీచింగ్ అండ్ రీసెర్చ్' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుండి డాక్టర్ ఎం కృష్ణశివప్రసాద్ హాజరై మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న టువంటి మార్పులను మనం తప్పకుండా స్వాగతించాలని, మార్పులకు అనుగు ణంగా ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సహా యంతో వేగ వంతమైన జ్ఞానాన్ని తక్కువ సమయంలో పొందవచ్చునని చెప్పారు. మొదటి సెషనలో విద్యా బోధనలో, పరిశోధనా రంగంలో ఎఐను ఎలా ఉపయోగించలో వివరించారు. రెండో సెషన్‌లో కంప్యూటర్ లాబ్‌లు ఏవిదంగా వినియోగించాలో ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు.అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులకు కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ క్రె.వి.బ్రహ్మం చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్రి, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, డాక్టర్ యు.రవికుమార్, డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్రి అధ్యాపకులు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు టిబిఆర్ ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరానికి చెందిన వ్యాపారవేత్త, ప్రముఖ ఆధ్యాత్మిక గీత రచయిత 'సాహితీప్రియ' పచ్చిపులుసు సూర్యనారాయణ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు టిబిఆర్ ఐకాన్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు. దాదాపు 1790 రోజుల నుండి రోజుకొక పాట చొప్పున మధ్యప్రదేశ్‌లోని శ్రీ ఉజ్జయనీ మహాకాళేశ్వరునికి భస్మాభిషేకం అనంతరం చేసిన అలంకారాలకు ప్రతి రోజూ ఒక అధ్యాత్మిక గీతం రచిస్తున్నారు. దీనిని అరుదైన రికార్డ్‌గా భావించి ఈనెల 14వ తేదీన హైదరాబాద్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికపై ఈ అవార్డును నిర్వాహకులు అందించనున్నారు.

విద్యాసంస్థల్లో జోరుగా పాఠ్యపుస్తకాల విక్రయాలు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మూడవ రోజూ పరిశీలన

విద్యార్థిసంఘం ఆందోళనతో విద్యాసంస్థలకు నోటీసులు

94.1సి జీవోకు నీళ్లొదిలిన అధికారులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో పాఠ్య పుస్తకాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. విషయం తెలుసు కున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థుల బృందం గత మూడు రోజులుగా పట్టణంలో పలు విద్యాసంస్థలను సందర్శించి పాఠ్య పుస్తకాల విక్రయాలను బహిర్గతం చేశారు. అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని నారాయణ, భవిష్య పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు ఉన్న గదుల గుర్తించి నాయకులు ఆందోళనకు దిగారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించారు. అయితే ఎంఈఓ కార్యాలయం సిబ్బంది సిఆర్‌పి వచ్చి భవిష్య, నారాయణ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు ఉన్న గదులకు తాళాలు వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ఎస్ఎఫ్ఐ నాయకులు తాళాలు వేయడం కాదు ఆ గదులను సీజ్ చేయాలని, వారికి నోటీసులు అందజేయాలని డిమాండ్ చేసి ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కోటా సాయి మాట్లాడుతూ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అమ్మడానికి వీలులేదని 94.1సి జీవో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా సత్తెనపల్లి పట్టణంలో పలు విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు డబ్బులు గుంజుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం పాఠ్య పుస్తకాలు జోరుగా అమ్ముతు న్నారని అయినా వీరిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు అటు తిరిగి చూడడం లేదని విమర్శించారు. అక్రమంగా పాఠ్య

పాఠశాలలో గుట్టలుగా ఉన్న పాఠ్య పుస్తకాలు

గుట్టలుగా ఉన్న పాఠ్య పుస్తకాలు పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పుస్తకాల అమ్ముతున్న పాఠశాల యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు మెతక వైఖరి అవలంబించేట్లయితే జిల్లా వ్యాపిత ఉద్యమానికి పూనుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి అమూల్య మాట్లాడుతూ పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో పెట్టడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను పాఠశాలల్లోనే అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు డబ్బులు గుంజుతున్నారని మండి పడ్డారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ సిబ్బంది ఇలా ఎప్పటినుంచో జరుగుతుంది కదా! ఇదేమి కొత్త కాదు కదా! ఇప్పుడు మీరు ఎందుకు ఆందోళన చేస్తున్నారని ఆందోళనకారులను ప్రశ్నించడం విచిత్రంగా ఉందని అన్నారు. దీన్నిబట్టి పాఠశాల యాజమాన్యాలు విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు డబ్బులు గుంజుతున్నారని అర్థమవుతుందని అన్నారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యాజమాన్యాలపై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసు కోవాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో ఎంఈఓ ఏ శ్రీనివాసరావు ఎట్టికేలకు దిగివచ్చి భవిష్య, నారాయణ పాఠశాలల యాజమాన్యాలకు వివరణ ఇవ్వాలని నోటీసులను అందజేశారు. దీంతో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళనను విరమించారు. కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రోహిత్, చంద్రిక, దీవెన, సాహిద్, సలీం, కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజకుమార్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అలసత్వం విడనాడాలి

వివిధ శాఖల అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మసాని సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలను సమన్వయం చేస్తూ ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సహకారంతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ హాలులో అమృత్ రైల్వేస్టేషన్ల పనుల పురోగతి, శంకర్ విలాస్ ఆర్వోబీ, పెనుమాక వద్ద ఆర్ యూ బీ, గుంటూరు నగరపాలక సంస్థలో పలు అభివృద్ధి పనులు, శానిటేషన్, గుంటూరు ఛానల్ విస్తరణ తదితర పనులపై కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులతో చర్చించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నందున విద్యుత్ స్థంబాలు పక్కకు మార్చే పనులకు నగరపాలక సంస్థ అధికారులను సమన్వయం చేసుకుంటూ రీఎస్టిమేషన్లు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఆర్వోబీ పిల్లర్స్ వారంలో ప్రారంభించేందుకు వీలుగా ట్రాఫిక్‌ను మళ్ళింపుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాలను తక్షణమేపక్కకు మార్చాలన్నారు. మూడవ ఫేజ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు సీఆర్డీఏ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు ప్రారంభించేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ ను మరింతగా మెరుగుపర్చేలా శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ నగరపాలక సంస్థ కమిషనర్, మేయరు అవసరమైనచర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ విధుల్లో అలసత్వం వహించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల న్నారు. నల్లపాడు వాటర్ ట్యాంకు స్థలం, వల్లూరి వారితోటలోని కార్మిక శాఖ స్థలం అభివృద్ధి నిమిత్తం నగరపాలక సంస్థకు అప్పగించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కమర్షియల్ గార్బేజీ తరలింపు ఏజెన్సీల ఎంపికను వెంటనే పూర్తిచేయాలన్నారు. నార్ల అడిటోరియం పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. మనససరోవరం స్థలం అభివృద్ధికి ముందుకు వచ్చే ఏజెన్సీలను గుర్తించాలని, పీవీకే నాయుడుమార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. అమృత్ పథకం ద్వారా మంజూరైన తాగునీటి పైపు లైను టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించ టానికి చర్యలు తీసుకోవాలని, గోరంట్ల మంచినీటి ట్యాంకు పెండింగ్ పనులు పూర్తి చేసి పూర్తి సామర్థ్యంతో నీటి సరఫరా చేయాలన్నారు. రైతులకు అతి ముఖ్యమైన గుంటూరు ఛానల్ విస్తరణకు పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రజల నుంచే వచ్చే ఫిర్యాధుల పరిష్కారం లో సంతృప్తి స్థాయి మరింతగా మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాల న్నారు. అభివృద్ధి పనులలో వివిధ దశలకు నిర్దేశించిన సమయానికి వాటిని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరో వారం పది రోజుల్లో శంకర్ విలాస్ ఆర్వోబీ పిల్లర్ల పనులు ప్రారంభమవుతా యన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నశీర్ అహ్మద్, గళ్ళా మాధవి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, కమిషనర్ పులి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని